



ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 16 । ఆగస్టు । 2025 । పేజీలు 8










# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

**వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15.(ప్రజాజ్యోతి) భారత దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరిని స్మరించుకుంటు, ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అని వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు.

**కామారెడ్డి జిల్లాలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి:-**

**వ్యవసాయం:** - ప్రస్తుత వానాకాలం సీజన్ కోసం 71 వేల 306 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను, 2 వేల 423 క్వింటళ్ల జీలుగు విత్తనాలను, 1 వేయి 495 క్వింటాళ్ల వరి ధాన్యం విత్తనాలను పంపిణీ చేయటం జరిగింది. రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రస్తుత వానా కాలం గురించి 3 లక్షల 3 వేల 568 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 305 కోట్ల 98 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది.

ప్రభుత్వం జిల్లాలో 1 లక్ష 96 వేల 554 మంది రైతులకు బీమా కలిగించింది. ప్రస్తుతం రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు 2 కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో మండలానికి 3 చొప్పున 72 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌఖర్యాన్ని కల్పించి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది.హో

**పౌర సరఫరా:**-అర్హులైన వారందరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో కొత్తగా 15 వేల 302 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా 48 వేల 971 మంది కుటుంబ సభ్యులను వారికి సంబంధించిన రేషన్ కార్డులలో జత చేయడం జరిగింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2 లక్షల 56 వేల 732 రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయటం జరుగుచున్నది. 500/ రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 50 వేల 131 మంది వినియోగదారులకు 5 లక్షల 58 వేల 981 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 16 కోట్ల 5 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.

**వరి ధాన్యం కొనుగోలు:** గత యాసంగిలో 3 లక్షల 82 వేల 555 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 446 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగింది. అంతేకాదు 887 కోట్ల 53 లక్షల రూపాయలను 73 వేల 640 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగింది.

ఇందిరా మహిళా శక్తి: ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయడమే ి౹ప్రజా ప్రభుత్వం లక్ష్యం. ఇందుకు గాను గ్రామీణ ప్రాంతాలలో 12 వేల 905 యూనిట్లను, ( మిగతా 8లో..)

**గృహ జ్యోతి:- ఈ పథకం క్రింద కామారెడ్డి జిల్లాలోని 1 లక్ష 62 వేల 747 మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని అందించడం జరుగుతుంది. ఇందు కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు 82 కోట్ల 74 లక్షల రూపాయలను ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించడం జరిగినది.**

**ఇందిరమ్మ ఇండ్లు:- జిల్లాలో 11 వేల 818 ఇండ్లు మంజూరు కాగా, 5 వేల 790 ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. అందులో 2 వేల 377 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు, 240 గోడల వరకు, 82 ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి చేయడం జరిగింది. జుక్కల్ నియోజకవర్గంలో బంగారుపల్లి గ్రామంలో ఒక ఇల్లు పూర్తి చేయటమైనది. ఇప్పటి వరకు లబ్దిదారులకు 25 కోట్ల 56 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.**

# మువ్వన్నెల రెపరెపలు



జుక్కల్ ..15 రిచ్ మైండ్ హైస్కూల్ లో

రాజంపేటలో...





బీజేపీ ఆధ్వర్యంలో





పాల్వంచ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో



జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



పెద్ద కొడపగల్ మండల కేంద్రంలో

బీబీపేట్ మండల కేంద్రంలో..







ఎల్లారెడ్డిలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో..



గాంధారి మండలంలోని వంద్రికల్ అంగన్‌వాడీ కేంద్రం లో

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కామారెడ్డి జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, సామాజిక సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో





భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో



బిఆర్ఎస్ ఆఫీస్ కార్యాలయం వద్ద..

## నేడు జెండా ఆవిష్కరణకు పిలుపు



గాంధారి ఆగస్టు 15(ప్రజాజ్యోతి) గాంధారి లక్ష్మమ్మ దేవి ఆలయంలో జరిగిన సమావేశంలో, లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుతూ కీలక నిర్ణయాలను ప్రకటించారు. తెలంగాణలోని లబనా తాండాల నాయక్ కార్బరీలకు, సంత్ మహారాజ్ లకు, మరియు సోదరులకు ఆయన తన విజ్ఞప్తిని తెలియజేశారు. 2025 ఆగస్టు 16న తెలంగాణవ్యాప్తంగా ప్రతి తాండాలో లబనా జెండాను ఆవిష్కరించాలి. ఇది నాయక్ కార్బరి, మహారాజ్, మరియు తాండాల లబనా కమిటీ ఆధ్వర్యంలో జరగాలి. 2025 సెప్టెంబర్ 5 నుండి సెప్టెంబర్ 30 వరకు గ్రామ, మండల, మరియు జిల్లా స్థాయి కమిటీలకు ఎన్నికలు నిర్వహించాలి. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మరియు సంగారెడ్డి జిల్లాల అధ్యక్షులతో రాష్ట్ర స్థాయి లబనా కమిటీని ఏర్పాటు చేస్తారు. ప్రతి తాండాలో సీనియర్ కమిటీ, యువజన కమిటీ, మహిళా కమిటీ, ఖేల్ ఖుద్ కమిటీ, మరియు విద్యార్థుల కమిటీలను ఏర్పాటు చేయాలి. ప్రతి కమిటీలో అధ్యక్షునితో కలిపి గరిష్టంగా 10 మంది సభ్యులు ఉండాలి. ఈ కొత్త కమిటీల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి తమ డిమాండ్లను సాధించుకోవాలని తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని ఆయన కోరారు.

# డాక్టర్ విజయ మహాలక్ష్మికి జిల్లా ఉత్తమ సేవా అవార్డు



రాజంపేట ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మికి శుక్రవారం జిల్లా ఉత్తమ సేవా అవార్డు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో జరిగిన అధికారిక వేడుకలో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ చైర్మన్ కోదండ రెడ్డి, జిల్లా కలెక్టర్ అశ్విన్ సాంగవాన్ల చేతులమీదుగా ఆమెకు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్ మాట్లాడుతూ, "మా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జిల్లా ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం గర్వకారణం" అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, సహచర సిబ్బంది, మండలంలోని పలువురు నాయకులు డాక్టర్ విజయ మహాలక్ష్మికి అభినందనలు తెలిపారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద



నిజాంసాగర్ ప్రజాజ్యోతి ఆగస్టు 15 కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి గంట గంటకు పెరిగిపోతోంది. అటు సింగూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తుతోంది. శు క్రవారం జలాశయంలోకి 25,500 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్, శివప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను, ప్రస్తుతం ప్రాజెక్టులో 6.781టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు అనుసంధానంగా నిర్మించిన కళ్యాణి ప్రాజెక్టుకు సైతం ఎగువ నుండి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నట్లు వెల్లడించారు. నర్సింగ్ రావు పల్లి శివారులో గల నల్ల వాగు మత్తడి పొంగిపొర్లుతున్నట్లు తెలిపారు. ఇటు సంగీతం రిజర్వాయర్ లోకి 300 క్యూసెక్కుల వరద నీరు రాగా.. మూడు గేట్లు ఎత్తి ప్రధాన కాలువలోకి విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక అధికారి గైర్హాజరు

నాగిరెడ్డిపేట్,ఆగస్టు15(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మండల ప్రత్యేక అధికారి,మాల్తుమ్మెద ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షేత్ర ఏడీఏ ఇంద్రసేన్ గైర్హాజరయ్యారు. ఇటీవలే వాతావరణ శాఖ నుంచి మూడు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రతి అధికారి సెలవు పెట్టకుండా పనిచేయాలని ఆదేశాలు జారీ చేసిన ఆదేశాలను



బేకాతు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సైతం లెక్కచేయకుండా మండల ప్రత్యేక అధికారి విధులకు గైర్హాజరయ్యారు. దింతో జాతీయ జెండాను ఆవిష్కరించాల్సిన అధికారి రాకపోవడంతో ఏవో ఆచరిత జెండాను ఆవిష్కరించినట్లు సిబ్బంది తెలిపారు. విధులకు రాకుండా మండల ప్రత్యక అధికారిగా కూడా ఏడీఏ మండలంలో నిర్వహించడం కొసమెరుపేనని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

రామారెడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఆగస్టు 15 సందర్భంగా ఫుట్బాల్ క్రీడాకారులు టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ యొక్క టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్తేజాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సి డి సి చైర్మన్ ఇర్షదుద్దీన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్,బిపేట రంజిత్, మండల నాయకులు బండి ప్రవీణ్, మండల కోఆర్డినేటర్ ప్రవీణ్ గౌడ్, రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మా గౌడ్, ల్యగల ప్రసాద్, కామారెడ్డి రవి,నరసింహులు, నామాల రవి, నామాల శంకర్,జెసిబి శేఖర్,ఎండి అద్నాన్, జుబేర్, గాండ్ల నరసింహులు, క్రీడాకారులు, ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఏఎంసి డైరెక్టర్ కు పరామర్శ

రామరెడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ రాజేశ్వరరావు,రామారెడ్డి మండల కేంద్రానికి పడిగేలా శ్రీనివాస్ సోదరుడు రేషన్ డీలర్ పడిగేల దత్తు, ఇటీవల అకాల మరణం చెందాడు. వారి కుటుంబ సభ్యులను పలువురు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మోషన్ పూర్ దత్త్రాద్రి,లింబద్రి నాయక్ ,జంగం లింగం, రవీందర్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,తదితరులు పరామర్శించారు.

## శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చిన్నారులు



సదాశివనగర్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి) శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులు క్రియాన్స్ పాటిల్ శ్రీకృష్ణుడుగా, ఆద్యపాటిల్ గోపిక వేషధారణ అందరినీ ఆకట్టుకున్నారు. అందంగా అలంకరించి.. హాయిగా.. "రేపల్లె వాడు గోపాలుడు, గోపిక" అంటూ పాటలు పాడిస్తూ పాటలకు నృత్యం చేస్తూ సంబురపడ్డారు.

## పేకాట స్థావరంపై గాంధారి పోలీసుల దాడి..

గాంధారి ఆగస్టు **15** (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో పేకాటరాయుళ్ల ఆటకట్టించారు పోలీసులు. పెద్ద పోతంగల్ గ్రామ పొలాల్లో రహస్యంగా సాగుతున్న పేకాట స్థావరంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. ఈ మెరుపుదాడిలో ఏడుగురు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు, అయితే మరొకరు చాకచక్యంగా తప్పించుకున్నారని ఎస్.ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ.. నిందితుల నుంచి **6** మొబైల్ ఫోన్లు, రూ. **5,885** నగదు, ఒక బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గ్రామపంచాయితీ భవన నిర్మాణం విషయంలో .. తలెత్తిన వివాదం

### సమరస్యంగా పరిష్కరించుకోవాలన్న ఎస్సై



నాగిరెడ్డిపేట్,ఆగస్టు15(ప్రజాజ్యోతి): మండలంలోని ఎర్రకుంట తండా గ్రామస్థులు శుక్రవారం పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చారు. ఈ సందర్భంగా బెజగం చెరువు తండా గ్రామ పంచాయితీ పరిధిలో గల బెజగం చెరువు తండాతో పాటు ఎర్రకుంట తండాలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీ బెజగం చెరువు తండాలోని అద్దె భవనంలో కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం మంజూరు కాగా గురువారం అధికారులు భవన నిర్మాణం కోసం మార్కింగ్ ఏర్పాటుకు ప్రయత్నించగా అదే గ్రామ పంచాయితీకి చెందిన ఎర్రకుంట తాండ గ్రామస్థులు విషయం తెలుసుకొని,బెజగం చెరువు తండాలో కాకుండా తమ ఎర్రకుంట తండాలో గ్రామా పంచాయితీ భవనాన్ని నిర్మించాలని అధికారులను కోరారు. దింతో అధికారులు మార్కింగ్ వేయడం నిలిపివేశారు. దింతో బెజగం తండా గ్రామస్థులు తమ గ్రామంలోనే గ్రామా పంచాయితీ భవన నిర్మాణం చేపడితే ఎర్రకుంట తండా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామ పంచాయితీ భవన నిర్మాణాన్ని అడ్డుపడుతున్నారని గురువారం స్థానిక ఎంపీడీఓతో పాటు,ఎస్సై కి వినతి పత్రం అందజేశారు. దింతో సమస్య పరిస్కారం కోసం ఎర్రకుంట తండాకు చెందిన కొందరికి పోలీస్ స్టేషన్ కు రావాలని సమాచారం ఇవ్వడంతో శుక్రవారం ఎర్రకుంట తండా గ్రామస్థులు మహిళలతో కలిసి పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు. గ్రామా పంచాయితీ భవన నిర్మాణంలో రెండు తాండాల మధ్య తలెత్తిన వివాదంను గ్రామస్థులు సామరస్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిష్కరించుకోవాలని గ్రామస్థులకు ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రకుంట గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

నాగిరెడ్డిపేట్,ఆగస్టు15(ప్రజాజ్యోతి): 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండం రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో ట్రాన్స్కో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివిటి సురేందర్,మండల కేంద్రంలోని వ్యవసాయ విస్తరణ అధికారి దివ్యశ్రీ ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



## జెండా పండుగ సాక్షిగా మద్యం అమ్మకాలు

**-పట్టుబడ్డ దుకాణ యజమాని**

నాగిరెడ్డి పేట్,ఆగష్టు15(ప్రజాజ్యోతి): ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం,అక్టోబర్ 2 గాంధీ జయంతి జయంతి రోజున మద్యం అమ్మకాలను నిషేధించిన విషయం విధితమే.79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యావత్ భారతదేశం అన్నిచోట్ల జాతీయ పతాకాలను ఎగురవేస్తుంటే మరోవైపు మందుబాబులు మద్యం మత్తులో మునిగి తేలుతున్నారు. మరి మద్యం అమ్మే వారికి ఈరోజు పంద్రాగస్టు అన్న విషయం గుర్తు లేదేమో అందుకే విచ్చలవిడిగా పట్టపగలే మద్యం విక్రయిస్తున్నారు. నాగిరెడ్డి పేట్ మండలంలోని బంజర గ్రామంలో కిరాణా దుకాణ యజమాని మద్యం అమ్ముతుండగా పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.అక్రమంగా మద్యం అమ్ముతున్నడాని పక్కా సమాచారం మేరకు బంజర తాండ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న పోతుల అనిల్ కిరాణా దుకాణంలో సోదా చేయగా ఆరు బీరు బాటిల్,ఆరు మద్యం సీసాలు,రెండు 90 ఎం.ఎల్ బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## కాంగ్రెస్ లో చేరిన బిజెపి గ్రామ అధ్యక్షుడు



ఎల్లారెడ్డి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని మల్కాపూర్ గ్రామ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు కటికెల అంజయ్య శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మదర్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సాయిబాబా ఆశ మొల్ల, సుద సంజీవులు, నాగం శ్రీనివాస్, సాయిబాబా గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థికి నగదు అందజేత

నాగిరెడ్డిపేట్,ఆగష్టు15(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ లో పదవ తరగతి చదివిన విద్యార్థి ఎర్ర చరణ్ గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో గణిత సబ్జెక్టులో 100/100 మార్కులు తీసుకొచ్చినందుకుగాను గణితం బోధించే ఉపాధ్యాయురాలు కవిత ఆ విద్యార్థికి వెయ్యి రూపాయలు నగదు బహుమతిగా స్వాతంత్ర దినోత్సవంసందర్భంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట్రామిరెడ్డి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పోచారం ప్రాజెక్ట్ ను సందర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు15(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ ను ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,మండల నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా పోచారం ప్రాజెక్టు కు పర్యాటకంగా అభివృద్ధి చేయాలనీ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, డ్యాం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు కృషి చేయాలనీ మండల నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,నాయకులు రాంచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఆకిడి గంగారెడ్డి,ఇమాం,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్,నర్సింహా రెడ్డి,మురళి గౌడ్,సాయాగౌడ్,సంతోష్ కుమార్,షాహీద్ పాషా,ఆరిఫ్,సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మెరిట్ స్కాలర్ షిప్ చెక్కు అందజేత

ఎడపల్లి ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న తేజశ్రీ అనే విద్యార్థినికి శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మెరిట్ స్కాలర్షిప్ ను అందజేశారు. ప్రతి సంవత్సరం చదువులో రాణిస్తున్న ఎస్సీ, ఎస్టీ బాల బాలికల ఉన్నత చదువుల కొరకు మెరిట్ స్కాలర్షిప్ మంజూరు అవుతాయని ఎడపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ మాధవి పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న తేజశ్రీ అనే విద్యార్థిని మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన సందర్భంగా ఆమెకు 3,000 రూపాయల చెక్కును కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ తో పాటు పాఠశాల కరస్పాండెంట్ మల్లెపూల సురేష్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెపూల మాధవి సురేష్ గౌడ్, బ్యాంక్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ వెంకటరావు



ఇందల్వాయి, ప్రజా జ్యోతి .ఇందల్వాయి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తాహసిల్దార్ వెంకటరావు 79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా నిజామాబాద్ లో ఉత్తమ అవార్డు గ్రహీతగా నిజామాబాద్ లో జిల్లా ఇన్చార్జ్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. తాసిల్ ఆఫీసులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పైన దృష్టి సారించి వెనువెంటనే సమస్యలు పరిష్కారంలో చూపించడంలో సఫలమయ్యారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు కంప్యూటర్ లో నమోదు చేయడం,రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సర్టిఫికెట్లను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపిక కావడం జరిగింది.దీంతో తాహసిల్దార్ వెంకటరావు సహచర సిబ్బంది నీతదితరులు అభినందించారు.

## కమ్మర్పల్లి ఏపిఎంకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

కమ్మర్ పల్లి ఆగస్టు15, ప్రజా జ్యోతి. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఏపిఎం అవార్డు కు కమ్మర్ పల్లి మండలం ఎంపిక చేశారు. డి ఆర్ డి ఏ %-% ఐకెపి శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందజేశారు.గ్రామీణ మహిళా సంఘాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల సమర్ధవంతమైన అమలు, క్రమశిక్షణ %-% ఇవన్నీ ఆయన అవార్డు సాధనకు ప్రధాన కారణాలుఅని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏపిఎం కిరణ్ మాట్లాడుతూ, ఈ గౌరవం నాకు మాత్రమే కాకుండా మా మండలంలోని మొత్తం బృందానికి చెందినది. గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేస్తాను అని తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్మూర్ పీడీ సాయ గౌడ్ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు



## బహుమతి ల ప్రదానం

కమ్మర్ పల్లి ఆగస్టు 15,ప్రజా జ్యోతి. లయన్స్ క్లబ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో చౌట్పల్లి హైస్కూల్ లో నిర్వహించిన మానవ సంబంధాలపై టెక్నాలజీ ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు మెమెంటో శాలువాలతో సత్కరించడం జరిగినది మొదటి విజేత జి. ప్రణవి విజ్ఞాన జ్యోతి స్కూల్ 1116, ద్వితీయ %వా% శాలిని 751 తృతీయ %వా% ప్రణవి చౌట్పల్లి 500 కన్సోలేషన్ ప్రైస్ %వీ% జయశ్రీ మీసిమి స్కూల్ గుడ్ ప్రజెంటేషన్ %ఎ% వినూత్న విజ్ఞాన జ్యోతి స్కూల్ విజేతలకు లయన్స్ క్లబ్ కోశాధికారి తెడ్డు రమేష్ గారి తండ్రి తెడ్డు గంగారం జ్ఞాపకార్థంగా విజేతలకు నగదు %ఎవశీ%ఆంధ్రయ్య బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లుక్క గంగాధర్.కార్యదర్శి రేవతి గంగాధర్.కోశాధికారి తెడ్డు రమేష్.కార్యవర్గం బద్దం రాజశేఖర్.చింత ప్రదీప్. చంద్రశేఖర్ విజయ్. రవీందర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో లోలం సత్యనారాయణ

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్, ఇందల్వాయి మండల కేంద్రంలోని కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు స్వతంత్ర దిన వేడుకల్లో భాగంగా జెండా ఎగరవేయడం జరిగింది బిజెపి మండల కార్యకర్తలు స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు అనంతరం లోలం సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ పథకాన్ని ఎగరవేయడం చాలా సంతోషకరమని సత్యనారాయణఅన్నారు, ఈ కార్యక్రమంలో శ్రావణ్ రాజు బిజెపి మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# పంద్రాగస్ట్ సంబరాలు
































ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో...







# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిజామాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు.**



ఎడపల్లి మండల పరిధిలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో



ఎడపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో



ఎడపల్లి



సిరికొండ మండలంలో







ఇందూర్ నగరం .. అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా






మాక్లూర్ గంగరమంద గ్రామంలో..






# సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారులకు ఉత్తమ ప్రశంసా పత్రాలు



సిరికొండ ఆగస్టు 15( ప్రజా జ్యోతి) సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారులకు ఉత్తమ ప్రశంస పత్రాలు. సర్కిల్ లెవెల్ అవార్డులను అందుకున్న సిరికొండ రేంజ్ అధికారి బి రవీందర్ డిప్యూటీ రేంజ్ అధికారి ఎస్ గంగారం, 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులను నాగిని భాను నిర్మల్ అధికారి ద్వారా అందుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ లచ్చయ్య ఎఫ్.ఎస్.ఓ రావుట్ల, కే శ్రీకాంత్ పిప్పిరి బీట్ ఆఫీసర్ వీరిరువురికి జిల్లా లెవెల్ ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్నట్లు సిరికొండ రేంజ్ అధికారి బి రవీందర్ తెలిపారు.

## ఉత్తమ ఎంపీడీవో గా సిరికొండ కె ఆర్ మనోహర్ రెడ్డి



ఉత్తమ ఎంపీడీవో గా సిరికొండ కెఆర్ మనోహర్ రెడ్డి. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ ఎంపీడీవోలుగా నందిపేట్, వేల్పూర్, కోటగిరి, సిరికొండ నలుగురికి ఉత్తమ ప్రశంస పత్రాలు అందజేసిన బీసీ కమిషనర్ నిరంజన్. దీంట్లో సిరికొండ ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి మండలానికి ఇందిరమ్మ ఇండ్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో కే ఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సిపి పి సాయి చైతన్య తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఎంఎల్హెచ్‌గా శైలజ..



ఎడపల్లి ఆగస్టు15 (ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో గల పల్లె దవఖాన లో ఎం ఎల్ హెచ్ పి గా విధులు నిర్వహిస్తున్న శైలజ ఎడపల్లి మండల ఉత్తమ ఎం ఎల్ హెచ్ పి గా ఎంపికై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. శైలజ ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి లో గల పల్లె దవఖానలో ఎం ఎల్ హెచ్ పి గా విధులు నిర్వహిస్తూ ఎడపల్లి ప్రభుత్వాసుపత్రి వైద్య అధికారులకు సహకారం అందించారు .కుర్నపల్లి, మంగళ్ పాహాడ్ గ్రామాలలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్ల తో పై రెండు గ్రామాలలోని మహిళా గర్భిణీలు, బాలింతలకు కావాల్సిన మందు మాత్రాలను పంపిణీ చేసి రెండు గ్రామాల ప్రజల స్థానిక ప్రజాప్రతినిధుల మన్ననలను పొందారు. ఇటీవల ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామానికి ఆకస్మిక తనకి కొరకు వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కుర్నపల్లిలోని పల్లె దవఖానలో సిబ్బంది హాజరు పట్టిక తో పాటు విధి నిర్వహణ పనితీరును పరిశీలించారు. ఏది ఏమైనప్పటికి కుర్నాపల్లి గ్రామంలోని పల్లె దవఖానలో ఎం ఎల్ హెచ్ పి గా విధులు నిర్వహిస్తున్న శైలజా ఎడపల్లి మండలంలోనే ఉత్తమ ఎం ఎల్ హెచ్ పి గా ఎంపిక కావడంతో పాటు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంస పత్ర%శీ% అందుకోవడం పట్ల అటు కుర్నాపల్లి, ఇటు మంగళ్ పహాడ్ గ్రామస్తులు, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, ఆశ వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తూ శైలజను అభినందించారు.

## ఉత్తమ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా వాగ్మరే సంజీవ్




ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న సంజీవ్ వాగ్మరే ఉత్తమ సిసి ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు, అలాగే ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నప్పుడు రైతులకు అందించిన సేవలను గుర్తించి ఆ శాఖ ఉన్నతాధికారులు ఆయనకు ఉత్తమ సిసి గా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మహిళా మండలి సమక్య తోపాటు కార్యాలయ సిబ్బంది అధికారులు సంజీవ్.ను అభినందించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని మారుమూల గ్రామానికి చెందిన సంజీవ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అటు స్వయం సహాయక సంఘాల మహిళలకు, ఇటు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతులకు న్యాయం చేయాలనే తపనతో ఆయన చేసిన కృషికి గాను ఉత్తమ సిసి గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పొందడం ఎంతో ఆనందంగా ఉందని సమాచార ఎడపల్లి ఐకెపి అధికారులు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ అదృశ్యం



ఎడపల్లి ఆగస్టు 15(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ కవిత (35)అనే మహిళ ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం నుండి కనబడకుండా పోయిందని కవిత భర్త కేతావత్ సుక్ లాల్ శుక్రవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదని పిర్యాదు లో పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమ తెలిపారు.

సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో...








సిరికొండ బంజారా భవనంలో ...



రెంజల్ మండలంలో..

# ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ రాజశేఖర్



మాక్లూర్ ఆగస్టు 15( ప్రజా జ్యోతి ) విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాక్లూర్ మండల ఎస్సై రాజశేఖర్ కు ఉత్తమ సేవా ప్రశంస పత్రం జిల్లా కమిషనర్ పి. చైతన్య సాయి చేతుల మీదుగా శుక్రవారం జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం లో భాగంగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ను పలువురు అభినందించారు. అనంతరం ఎస్. ఐ మాట్లాడుతూ.. బాధ్యతలను పెంచిందని, ఇకముందు కూడా విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషనర్ నిరంజన్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# పోచారం రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం




ఎడపల్లి ఆగస్టు 15(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని రామాలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని గ్రామ మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. దాన ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న సుమారు 50 మంది కి చీరలు కానుకగా ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజనీ కుమార్, క్యాషియర్ కట్ట లక్ష్మణ్, విడిసి సభ్యులు నరేందర్ చారి, పొంగు పోశెట్టి, పండరి, దానధర్మా ట్రస్ట్ వెంకట్ వి, వెవాక్ష్ ధర్మాట్రస్ట్ నరేశ్, కీర్తన రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డికి 'ఉత్తమ అవార్డు



కమ్మర్ పల్లి ఆగస్టు15, ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అనిల్ రెడ్డి క్రమశిక్షణతో పాటు నేరాల నివారణలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ అవార్డును అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ఉన్నత పోలీస్ అధికారులు ఘనంగా అందజేశారు. అనిల్ రెడ్డి ప్రజలతో సాన్నిహిత్యం, సమయస్ఫూర్తి, నేరాలపై దృఢమైన పోరాటం వంటి అంశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా సహచర సిబ్బంది, ప్రజలు ఆయనకు హార్దిక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరమ్మతుల కారణంగా రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం

ఎడపల్లి ఆగస్టు 15(ప్రజాజ్యోతి) బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమత్తు పనులు జరుపనున్న నేపథ్యంలో నేడు (శనివారం) మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, ఎడపల్లి విద్యుత్ 33/11 కేవీ సబ్ స్టేషన్ ఎడి ప్రభాకర్ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోగల బోధన్ రూరల్ సంగం, రెంజల్ మండలం తాడ్ బిలోలి, నీల గ్రామాలలో, బోధన్ రూరల్ చిన్నమావంది, ఎడపల్లి మండలంలోని ఏ ఆర్ పి క్యాంప్ సబ్ స్టేషన్లలో మరమత్తు పనులు ఉండడం పట్ల, రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. పై గ్రామాలలోని ప్రజలు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు..

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం



(మొదటిపేజీ తరువాయి)

169 కోట్ల 29 లక్షల రూపాయల పెట్టుబడితో మరియు పట్టణ ప్రాంతాలలో 154 యూనిట్లను, 5 కోట్ల 89 లక్షల రూపాయల పెట్టుబడితో వివిధ రకాల వ్యాపార సంస్థలను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం యూనిఫాం దుస్తులు కుట్టించినందుకు గాను మహిళా సంఘాలకు 1 కోటి 16 లక్షల రూపాయలు ఆదాయం లభించింది.

బ్యాంకు లింకేజీ మరియు స్త్రీ నిధి ద్వారా గ్రామీణ మహిళా సంఘాలకు గత ఆర్థిక సంవత్సరములో 818 కోట్ల 47 లక్షల రూపాయలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో ఇప్పటి వరకు 203 కోట్ల రూపాయలు మరియు పట్టణ మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలను ఋణ సహాయంగా అందించడం జరిగింది.

చేయూత పథకము:- మన కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల పింఛనులు కలిపి 1 లక్ష 62 వేల మంది పింఛను లబ్దిదారులకు ప్రతి నెల 36 కోట్ల 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడము జరుగుచున్నది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 1 లక్ష "0"టికెట్ల ద్వారా మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా జిల్లాలోని మహిళలకు 167 కోట్ల 19 లక్షల రూపాయల లబ్దిచేకూరింది.

విద్య:- జిల్లాలో బడి బాట కార్యక్రమం ద్వారా 18 వేల 977 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా చేర్చుకోవడం జరిగింది. 5.పాఠశాలలో 100 శాతం అడ్మిషన్లు కల్పించటమైనది. విద్యార్థులు లేక మూసివేయబడిన 5.పాఠశాలలను తిరిగి ప్రారంభించడం జరిగింది.

డైట్ మరియు కాస్మోటిక్ చార్జిల పెంపు:- ప్రభుత్వ హాస్టళ్ళు, సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మటిక్ చార్జీలను 200 శాతం, మెనూ చార్జీలను ఘననీయంగా పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడం జరుగుచున్నది. ఈ పెంపు వలన జిల్లాలోని 23 వేల 100 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది.

ఆరోగ్యం మరియు రాజీవ్ ఆరోగ్య శ్రీ:- జిల్లాలో గత ఏడాది కాలంలో 17 వేల 27 మంది నిరు పేదలకు శస్త్ర చికిత్సలు మరియు చికిత్స కోసం 44 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగినది.

వన మహోత్సవం:- జిల్లాలో ఇప్పటి వరకు 24 లక్షల 38 వేల మొక్కలను నాటడం జరిగింది.

చేప పిల్లల విడుదల: 2024-25 సంవత్సరమునకు 724 చెరువులలో 100% సబ్సిడీ పై 1 కోటి 37 లక్షల చేప పిల్లలను 1 కోటి 55 లక్షల రూపాయలు ఖర్చు చేసి విడుదల చేయడం జరిగింది. దీనివలన 13 వేల 500 ల మంది మత్స్యకారుల కుటుంబాలవారు లబ్ది పొందినారు

2025-26 సంవత్సరమునకు గాను 768 చెరువులలో 100% సబ్సిడీ పై 2 కోట్ల 83 లక్షల చేప పిల్లలను విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

భూ భారతి:- భూ భారతి (ఆర్ ఓ ఆర్) 2025 చట్టంలోని నిబంధనలు పారదర్శకంగా, సమగ్రంగా భూ వివాదాలకు తావులేకుండా, భూ యజమానుల హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి రూపొందించబడ్డాయి. డిజిటల్ మ్యాపింగ్ వ్యవస్థ ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, భూ భారతి లావాదేవీలను సులభతరం చేసి, సక్రమమైన భూ రికార్డు వ్యవస్థను ఏర్పరచడానికి దోహదం చేస్తుంది. జిల్లాలోని లింగంపేట మండలంను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి 23 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జిల్లాలోని ఇతర మండలాలలో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడ్డాయి. ఇట్టి రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సంబంధమైన సమస్యల పరిష్కార నిమిత్తము 36 వేల 752 ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇప్పటి వరకు అంగీకారయోగ్యమైన 977 కేసులను పరిష్కరించడం జరిగింది. వ్యవసాయ రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం నుండి సమయానుసారంగా ఇచ్చే మార్గదర్శకాలు మరియు సూచనల ప్రకారం జిల్లాలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతలో పరిష్కరించడానికి ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి ఉంది.

పురపాలక సంఘాలు:- జిల్లాలోని బిచ్కుంద పట్టణమును పురపాలక సంఘముగా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని 4 పురపాలక సంఘాలలో 100 రోజుల కార్యాచరణ ద్వారా సానిటేషన్ పనులు, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు, పార్కుల నిర్వహణ మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అమృత్ 2.0 :- జిల్లాలోని 3.పురపాలక సంఘములలో అమృత్ 2.0 పథకము క్రింద 180 కోట్ల రూపాయలతో చేపట్టబడిన నీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయి.




పోలీసు శాఖ:- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య గత సంవత్సరంలోని 7 నెలల కాలముతో పోల్చితే 41 కేసులు, 44 మరణాలు తగ్గటం జరిగింది. సిఐఈఆర్ అప్లికేషన్ ద్వారా ఈ సంవత్సరంలో పోగొట్టుకున్న సుమారు 4 కోట్ల రూపాయల విలువ గల 2 వేల 427 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందచేయటం జరిగింది. ఈ విషయంలో మన జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. మన జిల్లాను నేర రహిత సమాజంగా మార్చడానికి పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలతో పాటు మనందరి సహాయ, సహకారాలు కూడా తోడు కావాలని ఈ సందర్భముగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదన కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.